కథ

నమ్మకం

డి. విజయప్రకాష్

గేటు దగ్గర కారు ఆగిన చప్పుడు అవడంతో చదువుతున్న పేపర్ మడిచి పక్కన ఉన్న టీపాయి మీద పడేశాడు గోవిందాచారి. తన స్వవిషయం ఆరోజు పేపర్లో చదివిన ఆయన మనసు స్తబ్దుగా అయిపోయింది.

కారు దిగి డోరు గట్టిగా చప్పుడు చేస్తూ 'తన మిత్రుడు, తను చదివిన విషయం ఆయనా చదివి ఉంటాడని, ఆ ఆదుర్దాతోనే వాకింగ్ ట్రాక్ సూట్‌నైనా మార్చుకోకుండానే ఇటునుంచి ఇటేవచ్చినట్టు ఉన్నారు' అని అనుకున్నారు గోవిందాచారి.

"పేపర్ చదివావా గోవిందా" అరిచినట్టే అన్నారు లోపలికి వస్తూ పరాత్పరరావు.

"ఏ విషయం గురించి నువ్వు అడిగేది" అన్నారు ఆచారి తలవంచుకునే.

"ఎదురుగా పేపర్ పెట్టుకు చదవలేదంటే, నమ్మేంత వెర్రివాడిలా కానొస్తున్నానా? అదే నీ కుమారుడు ది గ్రేట్ రంగాచారి నీమీద కేస్ వేశాడటగా? అంత పెద్దవాడయ్యాడా వాడు?" ఆగని ఆవేశం ఆయనది.

"ఏదో చిన్నవాడు" నసిగాడు ఆచారి.

"ఎంత చిన్నవాడు? తండ్రి మీద కోర్టుకెక్కేంత చిన్నవాడా? వర్ధని ఇంట్లో ఉందా?" లేచి ఇంట్లోకి వెళ్లబోతూ అడిగాడు రావు.

"ఆవిడ లేదు వెళ్లిపోయింది"

"రంగా ఉన్నాడా?"

"వాడు లేడు. ఇద్దరూ కలిసే వెళ్లిపోయారు"

"అంటే"

"అంటే ఏముంది, నా జడ్జిమెంట్ నచ్చక వాణ్ణి తీసుకుని వర్ధని వెళ్లిపోయింది."

"వాడంటే ఉడుకురక్తం, చిన్నవాడు, తనకేమైంది? పాతికేళ్లపైన కాపురం చేసి, ఇవాళ ఇట్లా పసివెధవ మాటలు పట్టుకుని, సంసారంలో అట్టా వీధిన పడుతుందా? ఏళ్లు రాంగానే సరా, నీ మీదంటే కోపం సరే, నేను... నేనేం చేశారా? ఇన్నేళ్ల నుంచి నాదగ్గర అన్నయ్యా! అంటూ చనువుగా తిరిగిన మనిషి... పోనీ ఎక్కడికి వెళ్లిందో అదన్నా తెలుసా?" అన్నాడు రావు.

"రంగా దిల్‌షుక్‌నగర్‌లో ఫ్లాట్ తీసుకున్నాడుట. అక్కడికే వెళ్లి ఉంటారు"

"వెళ్లుంటారు అంటున్నావ్ నీతో చెప్పి వెళ్లలేదా?"

"లేదు, వెళ్లడమే తెలుసు. ఎక్కడికో తెలీదు. తర్వాత రంగా ఫ్రెండ్ శేషు వచ్చి వాళ్ల బట్టలు అవి తీసుకువెళ్లాడు."

"అసలు ఏం జరిగిందిరా? పేపర్లో చదివాగాని కొరుకుడు పడలా, 'వాడి ఉన్నతి కోరని తండ్రి' అని కూడా రాశారు. ఇంత స్వార్థపరుడివి ఎప్పుడయ్యావ్?"

"తినబోతూ రుచి ఎందుకు? రేపు 10గంటలకి కేసు అప్పుడే విందువుగాని"

"అయితే కోర్టుకి వెళదాం అనుకుంటున్నావా?"

"అది కోర్ట్ గొడవ, ఒక తండ్రీ కొడుకుల మాట కంటే కోర్టు సమస్లకి సమాధానం ఇవ్వాలిగా తప్పదు" అన్నాడు చారి.

"అయితే నువ్వు ఒక్కడివి ఎలా వెళతావ్? రేపు నేవస్తాలే. 10గంటలకి అన్నావుగా. రెడీగా ఉండు. నేవచ్చి పికప్ చేసుకువెళతా సరేనా, ధైర్యంగా ఉండు, అన్నీ చక్కబడతాయి" అన్నాడు. మిత్రుడికి అంతకంటే ఏం చెప్పాలో తెలియలేదు పరాత్పరరావుకి.



000

మర్నాడు కోర్టులో ఇరువక్షాలవాళ్లు హాజరయ్యారు. కేసు వేసినవాడు యువచిత్రకారుడు రంగాచారి. వాదికి సంబంధించిన

విచారణ మొదలయ్యింది. ప్రముఖ చిత్రకారుడు, అపరశిల్పి బ్రహ్మ అయిన గోవిందాచారికి, ఆయన కుమారుడికి మధ్య నడుస్తున్న కేసు ఇది. ఎంతో పేరు ప్రఖ్యాతులు ఉన్న వీరి కేసు తాను టేకప్ చేయడమే, సంచలనాత్మక విషయం కనుక బాగా తయారై వచ్చారు. అసలు ఆయనకి సత్తా ఎంత ఉందో తెలీదు కానీ, అంగ విన్యాసం, అరుపులు, కేకలతో కోర్టుని అందరకొట్టేస్తున్నాడు.

'మిలార్డు! నా క్లైంట్, ఇప్పుడిప్పుడే వృద్ధిలోకి వస్తున్న యువచిత్రకారుడు. గతనెలలో దేశం మొత్తం మీద చిత్రకారుల మధ్య కాంపిటేషన్ జరిగింది. ఆ విషయం అన్ని న్యూస్‌పేపర్లలో వచ్చింది. ఆ పోటీ కొరకు నియమితులైన ముగ్గురు జడ్జిల్లో ఒకరు, జగమెరిగిన ఈ గోవిందాచారి. ఆయన చిత్రాలకి దేశవిదేశాలలో కూడా మంచి గిరాకీ ఉంది. ఇక రంగాచారి విషయానికి వస్తే, ఇతనూ, మంచి చిత్రకారుడు అనేదానికి గత ఆరు మాసాల్లో మన హైదరాబాద్‌లోనే రెండు చిత్రకళా ప్రదర్శనలు నిర్వహించి, ఎంతో మంది ప్రముఖుల చేత శభాష్ అనిపించుకున్నాడు. ఆ ప్రదర్శనకి వచ్చిన ప్రముఖులు అంతా, అచ్చు రవివర్మ చిత్రాల్లా ఉన్నాయని కొందరు అంటే, బావు చిత్రాల్లా ఉన్నాయని కొందరు ప్రశంసలు కుప్పలు తెప్పలుగా కురిపించారు. తన కొడుకు తనని మించి పోతున్నాడన్న విషయం గ్రహించిన గోవిందాచారికి, తన కొడుకు మీద ఈర్ష్య మొదలైంది. నిద్రాహారాలు మాని అవకాశం కోసం వరితపించారు. క్రితంనెల తానే ఒక జడ్జి కావడం ప్రతివాదికి అవకాశం దొరికింది. దాంతో మిగిలిన ఇద్దరు జడ్జిలు అత్యధిక మార్కులు వేస్తే, గోవిందాచారి మాత్రం అతితక్కువ వెయ్యడంవల్ల ఫస్ట్ రావలసిన నా క్లైంట్, అంత టాలెంట్ ఉండి కూడా ఘోరపరాజయం పొందాల్సివచ్చింది. దానికి సాక్షిగా ఈ కాపీలు పరీక్షించండి" అని తన వాదన వినిపించారు.

ఈ విధంగా వాయిదాలు, వాదనలతో ఆరునెలలు సాగింది ఈ కేసు. గడిచిన ఆరుమాసాల్లో ఇంటా, బయటా ఎన్నో మార్పులు, చేర్పులు జరిగాయి. తండ్రీ కొడుకుల ఈ విషయం చాలామందికి ప్రముఖ చర్చనీయాంశం అయింది. వాక్ స్వాతంత్ర్యం ఉన్న దేశం కదా మనది. పత్రికలు తక్కువ తినలేదు. కానీ ఇన్ని రోజుల వాదనకి, ఈ రోజుకి ఓ ప్రత్యేకత ఉంది. అదే ఈ రోజు గోవిందాచారి భార్య వర్ధని తన భర్తకి వ్యతిరేకంగా, తానెందుకు మారవలసి వచ్చిందో, ఈ కేస్‌కు సంబంధించిన విషయాలు చెప్పనున్నారు. భర్తకీ బిడ్డలకీ వారధిగా ఉండవలసిన ఒక ఇల్లాలు, ఇలా అప్రూవర్‌గా మారి కోర్టు కెక్కడం అరుదైన విషయం. అందువల్లనేమో ప్రేక్షకులతో, పత్రికలవారితో కోర్టుహాల్ నిండిపోయింది.

తన స్వకారణాలవల్ల వరాత్పరరావు, తన మిత్రునికి సాయం రాలేకపోయారు. తప్పనిసరై గోవిందాచారి ఒక్కరే కోర్టుకి రావల్సివచ్చింది. కోర్టు ప్రొసీజర్ అయిన తర్వాత వర్ధనిగారిని పిలవడం జరిగింది. ఆమె బోనులోకి వచ్చింది. ప్రేక్షకులకి కేటాయించిన బెంచీల్లో ఒక వారగా తలవంచుకుని, తన ఆలోచనలతో కూర్చుని ఉన్నాడు ఆచారి. గతంలో ఆయన్ని తెలిసినవారు సైతం, ఇప్పుడు ఆయన్ని చూసి ఖచ్చితంగా గుర్తుపట్టరన్నది యథార్థం. ఆయనలో వచ్చిన మార్పు హృదయాన్ని కదిలించేట్టుగా ఉంది.

బోనులో వర్ధనీ ఇది చూసి ఆయన పరిస్థితి ఎంతవరకూ అర్థం చేసుకుందో ఆమెకే తెలియాలి. తన సంజాయిషీ మొదలుపెట్టింది.

"మైలార్డ్! ప్రముఖ చిత్రకారులు గోవిందాచారి నాభర్త. మాది ఒకరకంగా ప్రేమ వివాహం. వివాహం అయిన పదిసంవత్సరాలకి మా వంశోద్ధారకుడు రంగాచారి పుట్టాడు. వాడికి తండ్రిలాగానే చిన్నతనం నుంచి చిత్రకళ మీద అమితమైన ప్రేమ ఉండడంతో, గోడలు, కాగితాలూ చాలావన్నట్టు, తాగేపాలని కింద గచ్చుమీద పోసి, ఆ కిందపడ్డ పాలతో వేలు

డ్రీమ్ గర్ల్ కూతురి గోల

"ఎంత కాలం తల్లి చాటుచాటునే తిరుగుతుంటావు. ఆకు చాటు పిందె లాగా? కాస్త బయటికి వచ్చి ఫ్రీగా తిరుగు" అని బాలీవుడ్ జనం హేమమాలిని కూతురు ఈశకు సలహా ఇస్తున్నారట. చిత్రాలు విడుదల కాకముందే 'మస్త్' హీరో ఆఫ్తాబ్‌శివ్‌దాసానితో ప్రేమకథ నడిపింది ఈశ. దాన్ని గురించి అడిగితే, "ఎక్కడో ఏదో పార్టీలోనో, మరో చోటో ఎవరితోనో పరిచయాలూ, పలకరించు కోవటాలూ, నవ్వుకోవటాలూ వుండితీరుతాయి మాకు. అంత మాత్రం చేత ఇష్టమొచ్చినట్లుగా రాసేస్తే ఎట్లా? నా కంటూ మిత్రులూ, పరిచితులూ వుండరా? ఎంత సేపూ ధర్మేంద్ర -హేమమాలినుల కూతుర్నే గుర్తింపు బిళ్లను తగిలించుకుని తిరగాలా ఏం?" అని విసురుగా సమాధానమిస్తున్న ఈశ, స్కూల్ రోజుల్లో టామ్‌బాయ్‌లాగా తిరుగుతూ, చాలా అల్లరీ చేసేదట. అబ్బాయిల స్నేహాల వల్ల స్కూల్ నుంచి సస్పెండైందట కూడా.

ఎన్.

ముంచి చిత్రమైన బొమ్మలుగా వేసేవాడు. అలావాడికి ఊహ తెలిసి, పెన్సిల్ చేత పట్టేనాటికే ఏ వస్తువు చూసినా, బొమ్మ వెయ్యాలన్న తపన వాడిలో ఉండేది.

వృత్తిరీత్యా ఆయన మాతో గడిపే సమయమే చాలా తక్కువగా ఉండేది. అందువల్లనేమో వాడికి తండ్రితో అంత చనువు లేదనే చెప్పాలి. తల్లితండ్రి నేనే అయ్యి పెంచాను. చిన్నప్పటి వాడి చేష్టలకి మొదట్లో విని సంబరపడేవారు.

రంగాచారి పెరిగేకొద్దీ చదువు మీదకంటే, బొమ్మలు గీయడంలో మక్కువ చూపేవాడు. పర్యవసానం, అతికష్టంమీద పరీక్షలు పాసయ్యేవాడు. కాని వాడి బొమ్మలు చూసి స్కూల్లో కూడా టీచర్లు ఎంతో మెచ్చుకునేవారు. అయినా వాడిలో ఆయన ఆశించిన మార్పులేదు.

పోనీ ఏదైతే ఏం. వాడు మీ అంత చిత్రకారుడు అవుతాడేమో ఊరుకోరాదా అని నేనంటే అర్థం చేసుకునేవారు కాదు. వద్దురా అంటే వానికి కోపం, ఊరుకోండి అంటే వారికి కోపం.

ఎట్లానో స్కూల్ చదువు అయిందనిపించాడు అతికష్టంమీద రంగా. ఆ తర్వాత ఎవరెవరో వేసిన బొమ్మలు తెచ్చి అచ్చు అట్లాగే వేసేవాడు. ఒకరోజు వారు భోజనం చేస్తుండగా రంగా వేసిన బొమ్మ తెచ్చి చూపించడంతో సంతోషిస్తారనుకున్నాను. తినే పళ్లెం నేలకి కొట్టి, భోజనం మాని, కోపంగా వెళ్లిపోయారు. ఆ రకంగా ఆయన వాడి బొమ్మల్ని ఏవగించుకోవడం మొదలుపెట్టారు. చిన్న వయసులోనే ఇంత బాగా వేసినవాడు పెద్దైనకొద్దీ తనని మించిపోతాడని ఈర్ష్య అనకుంటా, అందువల్లనే వాణ్ని, ఒక తండ్రిగా వాడిలోని టాలెంట్‌ను ప్రోత్సహించలేక పోయారు.

చదువు ఒక రేంజ్‌కి వచ్చేదాకా, బొమ్మల జోలికి పోవద్దని కట్టడి చెయ్యడం మొదలుపెట్టారు. ఆయన వ్యతిరేకించిన కొద్దీ వాడిలో పట్టుదల పెరిగింది. వాడికి కోరిన డబ్బులిచ్చి సహకరిస్తున్నానని నాపైనా విరుచుకుపడేవారు. ఈగోల వడలేక రంగా తన మిత్రుల ఇళ్లల్లో ఉండిపోయి అక్కడే తన చిత్రాలు గీసేవాడు. తండ్రి నుంచి ఎలాంటి ప్రోత్సాహం లేకున్నా, ఇతరుల సహాయంతో తన చిత్రాల ఎగ్జిబిషన్ పెట్టాడు కూడా. అలా మంచి ఫ్రేంలోకి వస్తున్న మా రంగా పేవర్ ఎడ్వర్‌టైజ్‌మెంట్ చూసి తను వేసిన ఆయిల్ పెయింటింగ్‌ని కాంపిటేషన్‌కి పంపాడు.

చూసినవాళ్లందరూ వానికే ఫస్ట్ వస్తుందని బెట్టు సైతం కట్టారట. కారణం ఏమిటో తెలుసా మైలార్డ్ వాడి బొమ్మలు రవివర్మ బొమ్మల్లా ఉన్నాయని వారందరి ఉవాచ. అంత గొప్పగా ఉన్నాయన్నమాట.

ఎంతో ఆత్రంగా చూస్తున్న మాకు, రిజల్ట్ విని కనీసం థర్డ్ ప్రైజ్ రాకపోయేసరికి నిరాశ చెందిన నాకొడుకు డిప్రెషన్‌కి లోనై ఆత్మహత్యాప్రయత్నం చేసుకున్నాడు. ఎలర్టుగా ఉన్న వాడి మిత్రులు సమయానికి రక్షించి, నాకు మరోసారి పుత్రభిక్ష పెట్టారు. మైలార్డ్ దీనిని బట్టి ఎంక్వైరీ చెయ్యగా తెలిసిందేంటంటే ముగ్గురు జడ్జిల్లో ఇద్దరు హాయ్యస్ట్ మార్కులు వేయగా మూడోజడ్జి అయినా నాభర్త అతి తక్కువ మార్కులు వెయ్యడంవల్ల నాకొడుకుకి అన్యాయం జరిగింది.

ఈ విషయం తెలిసే నాకొడుకు సూసైడ్‌కి ప్రయత్నించాడని తెలిసి ఒక తల్లిగా, నా బిడ్డకి న్యాయం చెయ్యాలన్న తపనతోనే ఇలా కోర్టుని ఆశ్రయించాల్సి వచ్చింది."

"మరొక్క విషయం, అతి ముఖ్యమైనది చెప్పుకోవడానికి అనుమతించాలి మిలార్డ్!" అంది వర్ధని.

"గ్రాంటెడ్!" అన్నారు జడ్జి.

"ఈ ఒక్క చిత్రలేఖనం విషయం తప్ప మావారికీ మాకూ మధ్య ఎలాంటి అరమరికలూ లేవు. అన్ని రకాల స్వాతంత్ర్యాలు, అంటే ఆర్థిక స్వాతంత్ర్యంతో సహా, మా ఆ ఇంట్లో ఉండేవి. ఈ ఒక్క చిత్రలేఖనం విషయంలో మేమిద్దరం ఎన్నో చేదు అనుభవాలు అనుభవించాం" అంటూ ముగించింది వర్ధని. తలవంచుకున్న ఆమెకు కళ్లు మాత్రం బాధతో ధారలు కట్టాయి. ఆపే ప్రయత్నం అన్నట్టు, వమిటకొంగు అడ్డుపెట్టుకుని తన దుఃఖాన్ని దిగమింగుతూ బోను దిగింది వర్ధని.

"కోర్ట్ ఈజ్ ఎడ్జర్న్డ్" అన్నారు జడ్జిగారు.

కోర్టు హాలు దాటి కొడుకుతో బయటకి వెళుతున్నప్పుడైనా తలెత్తి గోవిందాచారిని వర్ధని చూసి ఉన్నట్లైతే పరిస్థితి మరోలా ఉండేది. చూడలేకపోవడమే ఆమె దురదృష్టం.

మళ్లీ వారానికే వాయిదా పడింది. పులిలా తిరిగిన గోవిందాచారి తూలిపడబోతే, శ్రేయోభిలాషులు ఆత్రంగా పట్టుకుని సాయపడ్డారు.

వారికి కృతజ్ఞతలు తెలుపుతూనే నిష్క్రమించారు ఆచారి.

000

ఆరోజు గోవిందాచారి తన వర్షన్ వినిపించాల్సిన రోజు. కోర్టు సాంప్రదాయ పద్ధతుల అనంతరం ఆచారి పేరు పిలవడంతో,

బాలీవుడ్‌కు మరో కొత్తనటి

కొత్త నటంటే కాజోల్ చెల్లెలు తనీశ. తల్లి తనూజ పోలికలెక్కువ తనీశలో. ఫోటోలో చిన్నప్పటి తనూజలా వున్నా, ఇంకా లలితంగా కనిపిస్తూంది. తనీశ కూడా సినీనటి కావాలని మోజు పడుతున్నది. పదహారేళ్లప్పుడే శేఖర్‌కపూర్, 'తర రం పం పం' చిత్రం కోసం అడిగాట్ట తనీశను. మరీ వయసు తక్కువ కదాని వద్దనుకుందిట. పెద్దగా చదువు మీద శ్రద్ధేమీ లేదట కానీ, 'బిపిఎల్ ఓయే' కార్యక్రమానికి ఆంకర్‌గా బిజీగా వుందట. నటించాలనే తనీశ కోరికను గమనించిన 'జీజూ' బావగారు అజయ్‌దేవగణ్ మరునాడు సెట్ల మీదికి రమ్మన్నాట్ట. బావ గారి ఇన్స్పిరేషన్‌తో తనీశ బాలీవుడ్‌లోకి అడుగు పెట్టింది. తనీశ కూడా తల్లి తనూజ పేరు నిలబెడుతుందనే అనుకుందాం.

ఎన్.

వరాత్పరరావు, మరొకరి చేతి ఆసరాతో బోనులో నిలబడ్డారు ఆచారి. ఆయన, మానసిక, శారీరక పరిస్థితులు ఎంత అధ్వాన్నంగా ఉన్నాయో చెప్పకనే చెబుతోంది ఆతని ఆగమనం.

ఆచారిని లోగడ కొద్దిగా తెలిసిన జడ్జిగారు సైతం, ఆయన్ని చూసి ఆశ్చర్యపడ్డారు.

"మీరు లాయర్ని పెట్టుకుంటారా?" అన్న జడ్జిగారి ప్రశ్నకు, 'వద్దు' అన్నట్టు తల ఆడించారు ఆచారి.

"వాది మాటలు విన్నారు కదా, ఈ విషయంలో మీరు ఏవన్నా చెప్పదలచుకున్నారా?" అన్నారు జడ్జి.

"యస్ యువరానర్! నామీద కేసు వేసిన వారు స్వయానా నా భార్యా, నా కుమారుడే. ఇందులో సందేహం లేదు. నేను వారి ప్రశ్నకి జవాబు చెప్పడానికి ముందు, కొన్ని ముఖ్య విషయాలు చెప్పదలచుకున్నాను. అవి కోర్టువారికి ఎంతవరకు ఉపయోగపడ్తాయో తెలియదు" అంటూ అనుమతి కోసం అన్నట్టు ఒక క్షణం ఆగారు ఆచారి.

"పర్మిషన్ గ్రాంటెడ్" అన్నారు జడ్జి.

పొడారుతున్న గొంతును సవరించుకుని సన్ననిస్వరంతో చెప్పడం మొదలుపెట్టారు.

"గత కొన్ని తరాలుగా మా వంశీకులు పెద్ద శిల్పకళాకారులు. ఎన్నో దేవాలయాలకి శిల్పాలు చెక్కిన వంశం మాది. అప్పట్లో ఈ కళకు రాజుల ఆదరణ ఉండటం వల్ల శిల్పాలు చెక్కి. రాజుల తైలవర్ణ చిత్రాలు వేసి వాళ్ల ప్రాపకంతో, పేరుతో పాటు ధనార్జన కూడా చేశారు. జమీందారీ ఫాయిదాలో మా తాతముత్తాతలు సుఖసంతోషాలు అనుభవించారు. కాలక్రమాన రాజులు, రాజ్యాలు నశించాయి. ఆ కళకీ ఆదరణ నశించింది. మాతాతగారు వేదాచారి హయాం నుంచి మరీ చితికిపోయింది మా ఆర్థిక పరిస్థితి. మానాన్నగారు రాఘవాచారి కాలానికి ఒకటీ అరా శిల్పాలు చెక్కినా, చిత్రాలు గీసినా జనాదరణ లేక, ఆ వృత్తి వల్ల ఆదాయం లేక అప్పులే మిగిలాయి. అంత పెద్ద కళాకారుల వంశంలో పుట్టి మరోపని చేసుకోవడానికి నామర్దాగా భావించిన నాతండ్రి ప్రాపకంలో సొంతం చితికిపోయినా నాకు గాని నా సోదరులకు గాని ఇతరత్రా చదువులకి, వృత్తులకి పంపలేదు. భయంకర దారిద్ర్యంతో సరైన టైంలో వైద్యం మాట అటుంచి, సరైన ఆహారం లేక నా తల్లిదండ్రులు, సోదరులూ పరలోకం చేరారు. మా నాన్నగారికి ఇచ్చిన మాట కోసం ఈ వృత్తిని నమ్ముకున్న నేను ఒకకప్పు కాఫీకి, ఒక్కపూట తిండికోసం అహోరాత్రులు కష్టించి వేసిన చిత్రాలు అమ్ముకున్నానంటే మీరు నమ్మగలరా మిలార్డ్. రోడ్డు పక్కన కూర్చుని, ఆత్మ చంపుకుని కూరలు అమ్ముకున్నట్టు నా చిత్రాలు అమ్ముకున్నాను. అప్పటికే నా వయసు ముప్పై సంవత్సరాలు.

అట్టా నా చిత్రాలు కొనుక్కున్న మహానుభావుల్లో ఒకరు, నా చిత్రాన్ని ఒకదాన్ని ఒక ప్రముఖ ఫారిన్ కంపెనీకి పంపడం, అనుకోకుండా అది సెలక్ట్ కావడం యాదృచ్ఛికం. ఆ మహానుభావుడు నా అడ్రస్ వెతక్కుంటూ వచ్చి మరీ ఆ విషయం నాకు తెలియజేశారు. అంతే కాకుండ తన ఇంట్లో ఒక రూం వసతి ఇచ్చి, నన్ను ఈ లోకం ఒక మంచి చిత్రకారుడుగా గుర్తించేవరకూ నా వెన్నంటి అండగా నిలిచారు. ఇవాళ నేను ఇంత ఎత్తు ఎదగడానికి ఆ పుణ్యాత్ముడి చలవే యువరానర్! మీరు అనుమతిస్తే వారిని ఈ కోర్టుకు పరిచయం చేస్తాను. ఆయనే ఈ ప్రొఫెసర్ వరాత్పరరావు. వారి అండదండలే లేకుంటే ఎప్పుడో.... ఎప్పుడో కాలంలో కలిసిపోయేవాణ్ని.

అప్పట్లో నా చిత్రాలకి మోడల్సుగా కొందరు స్త్రీలు సహాయపడ్డారు. అలా తారసపడ్డ వాళ్లలో వర్థని కూడా ఒకటి. నా ఏకాగ్రత, డిసిప్లిన్, సంస్కారం, కారణంగా నన్ను ప్రేమించానని అప్పట్లో చెప్పినప్పుడు, నేను మొదట సమ్మతించలేదు. నాకు చిత్రలేఖనమే భుక్తి, ఇందులో ఎంత రాణిస్తానో తెలీదు. ఈ స్థితిలో ఇంకోకళ్లని నా జీవితంలోకి ఆహ్వానిస్తే సంసారం, పిల్లలు అంటూ నా బాధ్యతలు పెరుగుతాయి. ఇలాంటివన్నీ నావల్ల కాదని నిరాకరించాను. ఆమె తన ప్రయత్నం మానలేదు.

నాలో ఓ దుర్గుణం కూడా ఉంది. ఏదన్నా చిత్రం మొదలుపెడితే అది పూర్తి చేసేదాకా పరిసరాలని మర్చిపోయి పాటుపడేవాణ్ని. అందువల్ల నన్ను ఈ సంసార జంఝాటంలోకి లాగొద్దని వేడుకున్నా. చావనన్నా చస్తాకానీ ఇంకోణ్ని చేసుకోనన్నది వర్థని.

ఇక ఇటు లాభం లేదని, అటు వరాత్పరరావు వైపు నుంచి ప్రయత్నాలు మొదలుపెట్టింది. ఆయనతో కొంత తర్జనభర్జన జరిగాక ఒప్పుకోక తప్పలేదు. భయపడుతూనే సమ్మతించా. అలా అనుకోకుండా మా వివాహం జరిగింది.

వర్థని వచ్చిన వేళావిశేషం పట్టిందల్లా బంగారం అయింది. ఎన్నో ఒడుదుడుకులు ఎదిరించి అంచలంచలుగా ఈస్థితికి ఎదిగాను. ఇక పిల్లలు పుట్టరేమోనని వర్థని మదనపడుతున్న రోజుల్లో మా వివాహం అయిన 10 సంవత్సరాలకి రంగాచారి పుట్టాడు. వాడు పుట్టిన రోజునే

వీళ్లూ దెబ్బలాడుకున్నారట!

ఇంకెవరో కాదు, బిపాశాబసు-జాన్ అబ్రహామ్. అసలు జరిగిందేమిటంటే, ఓ రోజు రాత్రి బిపాశ రోడ్డు మీద దాదాపుగా పరుగెడుతూ కనిపించిందట జనానికి. ఆమె వెంటే పరుగులు తీస్తున్నాడు ఆమె నావటానికి జాన్. కారెక్కి కూడా వెంటబడ్డాట్ట. అతన్ని కాదని ఆటో ఎక్కేసిందట బిపాశ. చూసినవారు "ఇదేమిటి, వీళ్లు కూడా విడిపోతారా?" అనుకున్నారట, అక్కడ వాళ్లిద్దరినీ చూసినవారు. వారి అంచనాలు తలకిందులు చేస్తూ బిపాశ. తన దగ్గరి మిత్రులనూ, పరిశ్రమలోని వారినీ పిలిచి, జాన్ బర్త్‌డే అంటూ పార్టీ ఏర్పాటు చేసిందట సర్‌ప్రైజ్ ఇస్తూ. జరిగిందంతా మరిచిపోయి, అందరికీ జంటగా కనిపించి కనువిందు చేశార్ట ఇద్దరూ. అయినా ఈ మధ్య బాయ్‌ఫ్రెండ్ల మీద కూడా నటీమణులు తీవ్రస్థాయిలోనే అలుగుతున్నట్టున్నారే!

ఎస్.

నిర్ణయించుకున్నా. 'నేను, నా పూర్వీకుల్లా ఈ కళనే నమ్ముకుని వాణ్ని కూర్చోపెట్టకూడదని. మొదట చదువు ముఖ్యం. రంగాచారి అదృష్టాన ఈ చిత్రలేఖనం అబ్బినా, ఇది హాబీగానే ఉండాలి తప్ప, అదే జీవనాధారం కాకూడదు అని.

వాణ్ణి పెద్ద విద్యావంతుణ్ని చెయ్యడానికి ఎంత డబ్బు అయినా ఖర్చుపెట్టి పైకి తేవాలన్న తపనవల్ల, బాల్యం నుంచి కొంత స్ట్రిక్ట్‌గా ఉంచిన మాట యదార్థం. పసివాడుగా ఉన్న రంగా వేసిన బొమ్మలు ముద్దుముద్దుగా ఉండి సంతోషం అనిపించినా చదువు అశ్రద్ధ చేస్తున్నందుకు కోపగించుకునేవాణ్ని.

ఇక నాభార్యది దృతరాష్ట్రుడి ప్రేమ. ఇదంతా విడమర్చి చెప్పినా ఖాతరు చేసేది కాదు. వాడి ఇష్టానుసారం డబ్బులు ఇచ్చేది. అలా వాడు క్రమేపి నా చెయ్యిదాటిపోవడం మొదలుపెట్టాడు. పోనీ అట్లా అన్న ఊరుకుందామన్నా అందులో మెళకువలు నేర్చుకోవడానికి ప్రయత్నించేవాడుకాదు. ప్రముఖులు వేసిన చిత్రాలు తెచ్చి మక్కికి మక్కి వేస్తూ ఉండేవాడు. ఒక తల్లిగా వాడు వేసిన చిత్రాలు చూసి ఆనందించేది వర్థని. అందులో ఉన్న తప్పొప్పులు ఆమెకి తెలియవు.

ఏ కళకైనా తనదంటూ ఒక శైలిని, శిల్పాన్ని ఏర్పర్చుకోవాలి? అప్పుడే ఆ కళ రాణిస్తుంది. ఒక పికాసోలానో, బాపూలానో, వెయ్యడం గొప్ప అంటారా? కిషోర్ కుమార్‌లానో, ఘంటసాలలాగానో పాడితే గుర్తింపు వస్తుందంటారా? ఏ కళకైనా ఇమిటేషన్ పనికిరాదు. తన కుంటే తను చెప్పినట్టు నడవాలి తప్ప, అనుకరణ అతిశయోక్తి పనికిరాదు. రంగా చేస్తున్న పెద్ద తప్పు అదే. వర్థనీ అన్నట్టు వాడి 'ఎగ్జిబిషన్' చూసిన వారంతా ఇంకొక ప్రముఖులతో పోల్చారు తప్ప, వాడిలోని కళని ఏవిధంగా గుర్తించినట్టు. ఈ విషయాలు విడమర్చి చెప్పాలన్నదే నేను చేసిన ప్రయత్నం, ఎప్పుడూ జయప్రదం కాలేదు. అదే నా దురదృష్టం. దయుంచి మీరు ఈ చిత్రాలని పరిశీలించండి" అంటూ రెండు విడి చిత్రాలను కోర్ట్‌కి సమర్పించారు ఆచారి.

పరిశీలిస్తున్న జడ్జికి మరో జత చిత్రాలను అందించారు ఆచారి.

జడ్జితో "మిలార్డ్! మీ ముందున్న చిత్రాలు ఒకటి ప్రముఖులు వేసినవి, మరోటి రంగాచారి వేసినవి. మచ్చుకు చూపించాను. ఆరోజున అతను కాంపిటేషన్‌కు పంపిన మూడోజత. ఒకటి మాతాతగారు వేదాచారి వేసిన చిత్రం రెండోది రంగా వేసింది. అది అనుకరణ చిత్రం. అది తెలిసికూడా, వానికి నేను ఫస్ట్‌ప్రైజ్ ఇచ్చుంటే 'జడ్జి'అన్న ఆ గౌరవపదవికే కాక, ఆ కళమాతల్లికి మోసం చేసినవాణ్ని అవుతాను. అందువల్లనే నేను తక్కువ మార్కులు ఇచ్చాను. అపార్థం చేసుకున్న నా వాళ్లకి పగవాణ్ణి అయ్యాను.

గత పాతికసంవత్సరాలుగా కావురం చేస్తున్న నాభార్య ఇలా ప్రవర్తించడం, నిజంగా నేను సిగ్గుపడవలసిన విషయం.

నిప్పుని నిప్పుగా బిడ్డలకి చెప్పలేకపోవడం ఒకతప్పైతే, వాని తప్పుడు మార్గాన్ని ప్రోత్సహించడం ఆమె చేస్తున మరో తప్పు. అంతే తప్ప అతను నన్ను మించిన వాడు అవుతాడంటే, నాకు అంతకన్నా కావలిసందేముంది?

'మిలార్డ్! ఇప్పటికైనా మించింది లేదు. తన తప్పు తెలుసుకుని తనదైన శైలి ఏర్పరుచుకుని సాధన చేస్తే, ఇప్పుడున్న మన చిత్రకారుల్ని ఎందరినో తనదైన శిల్పంతో మించవచ్చు. అంతేతప్ప వారిలానే వేస్తానంటే ఇక నేను చెయ్యగలిగిందేమీలేదు. నావల్ల ఆ తల్లీబిడ్డలకి ఇబ్బంది కలిగి ఉంటే, ఈ సభాముఖంగా క్షమాపణ కోడానికి వెనుదీయను.

"చిరంజీవి రంగాచారి నన్ను మించిన చిత్రకారుడుగా తనని తాను తీర్చిదుద్దుకుంటాడనీ, దిద్దుకోగలడనీ ఆశిస్తూ అతనిని ఆశీర్వదిస్తూ శలవు తీసుకుంటున్నాను మిలార్డ్!" రెండు చేతులూ ఎత్తి ఆశీర్వదిస్తున్నట్టు నుంచున్న గోవిందాచారి ఆబోనులోనే ఒరిగిపోయారు అచేతనంగా.

అక్కడ ఏం జరిగిందో తెలుసుకుని ముందుకు ఉరికిన వరాత్పరరావు గుండె ఆగినంత పనైంది. అప్పటికే జరగవలసిన అన్యాయం జరిగిపోయింది. ఎన్నాళ్ల నుంచో తన భార్యా, కుమారునికి చెప్పాలనుకున్న విషయం, కోర్టు ముఖంగానైనా చెప్పగలిగినందుకోయేమో గోవిందచారి ముఖం ప్రశాంతంగా ఉంది. తమ తప్పు తెలుసుకుని, కనువిప్పు కలిగేసరి ఒక అమూల్య రత్నాన్ని పోగొట్టుకున్నారు ఆ తల్లీకొడుకులు. ■

అర్జున్‌ను అవమానించాట్ట!

అన్నారెవరో. అందుక్కారణం 'దిల్ కా రిష్తా' చిత్రంలో అర్జున్‌రామ్‌పాల్ సరసన ఐశ్వర్య నటించటమే. ఆ సంగతే అడిగితే అర్జున్, "సల్మాన్ చాలా మంచివాడు. నేను, ఐశ్వర్యా కలిసి నటించినప్పుడు ఒక్క రోజంటే ఒక్క రోజు కూడా సెట్ల మీదికి రానేలేదు. మరలాంటప్పుడు ఎవరో అతను నన్నవమానించాడంటే ఎట్లా? అతన్నందరూ అపార్థం చేసుకున్నారు. చేసుకుంటూనేవున్నారు" అంటున్నాడు అర్జున్. పొగడకపోయినా తంతాడనే భయమని కొందరి ఊహ. ఇటీవల అమీశాపటేల్‌తో అర్జున్‌కున్న ప్రణయసంబంధాల వల్లే తను దర్శకనిర్మాతలకు ఆమెను సిఫారసు చేస్తున్నాడట. "అబ్బే, నేనవరికీ సిఫారసు చెయ్యనేలేదు. దయ చేసి నన్నొదిలి పెట్టండి! నేను విన్న చెత్త సంగతుల్లో ఇదే నంబర్ వన్. అస్సలు నిజం కాదు!" అంటున్నాడు అర్జున్ తల పట్టుకుంటూ.

ఎస్.